# నువ్వు కోరే న్యాయం

## ఎం.వి.ఎస్.ఎస్.ప్రసాద్

"నేనింకా ఎంతసేపు వెయిట్ చెయ్యగలను సార్? వచ్చి గంట దాటింది ఇలా ఒక్కొక్క పనికి గంటల తరబడి నిలబడితే మేము మిగతా పనులూ విషయాలు చూసుకోక్కరలేదా'? అన్నాడు శంకరం నిప్పులు గక్కుతూ నిజానికి ఆరోజు బ్యాంక్ ప్రారంభించి గంట కూడా కాలేదు

మీరు ముందలా కూచోండిసార్ అసలు ఏం జరిగింది'? ప్లీస్ కూచుని వివరంగా చెప్పండి' అన్నాడు బ్యాంకు మేనేజరు ముకుందరావు

నేను ఇంతసేపు ఏ పనికి వెయిట్ చెయ్యలేనుసార్ ఏదో ఐదు నిమిషాలు పది నిమిషాలు అయితే ఫరవాలేదు కానీ ఒక పూటల్లా కూచో మంటే మాత్రం కష్టం కంప్లైంటు బుక్కు ఇలా ఇవ్వండి నేను కంప్లైంట్ రాయదలుచుకున్నాను

సార్ ఇంతకి మీరెందుకొచ్చారు ఏమిటి చెప్పారుకాదు మీ పని వెంటనే చేయిస్తాను

డ్రాఫ్టు తీసుకుందామని వచ్చాను ఎవరో చలపతి అట ఏ పని చేయకుండా కాలం నెట్టేస్తున్నాడు విషయం అడిగితే సరిగ్గా సమాదానం కూడా చెప్పడంలేదు

ఓహో'' అతనా'? అతనికి పాపం ఈమధ్య ప్రమాదంలో బార్యా చాలాకాలం తరువాత పుట్టిన ఎల్లాడు చనిపోయారు బాగా క్రుంగిపోయాడు ఏదో జీవచ్ఛవంలా బతుకుతున్నాడు నేను చెపుతానులెండి

బాగానే ఉంది మీరు చెప్పేది మరి అటువంటివాడు బ్యాంకుకి వచ్చి మా ప్రాణం తీయడం ఎందుకు'? అతనుసరే ఆ పక్కగా కూచున్నాడు అతను మహ పొగరుగా మాట్లాడుతున్నాడండి

ఎవరూ'' తెల్లగా సన్నగా పొడవుగా ఉంటాడు అతనేనా?

ఆఁ'

అతను చాలా మంచివాడండి పని కూడా చాలా బాగా చేస్తాడు

కాకిపిల్ల కాకికి ముద్దని మీ స్టాఫ్‌ని వెనకేసుకొచ్చి మీరలాగే చెప్తారు మా బాధలు మీకేమి అర్థమవుతాయి'? ఎనీవే నేను కంప్లైంట్ రాసే తీరుతాను

చూడండి మిస్టర్ '?

శంకరం

ఆఁ' శంకరం నేను అతనిని మందలిస్తాను అతనికి కొంచెం పని వత్తిడి ఎక్కువ అవడంవలన కొంచెం చిరాకు పడుంటాడు అసలీపాటికి మీ పని అయిపోయే ఉంటుంది అంటూ ముకుందరావు ప్యూనుని పిలిచాడు

ఇంతకి మీదే ఊరు డ్రాఫ్టు సార్? ఎంత అమౌంట్'

హైదరాబాద్ ఏభైయి రూపాయలు

ప్యూనుకి వివరాలు చెప్పి పంపించాడు ముకుందరావు "మీ స్టాఫంతా షికార్లు కొడుతూంటే మీరు చూస్తూ ఊరుకుంటారేమిటి? ఒక్కళ్ళు కోడా పట్టుమని పది నిమిషాలు సీట్లో కూచోరు మీరు బుక్కు ఇవ్వండి లేకపోతే పైకి రాయాల్సి ఉంటుంది' అన్నాడు శంకరం

ముకుందరావుకి చాలా కోపం వచ్చింది అయినా నిగ్రహించుకున్నాడు తనమీద. తన అజమాయిషీమీద కామెంటు ఆయనకి చాలా బాధ కలిగించింది అంతలో ప్యూను-డ్రాఫ్టు తీసుకువచ్చి శంకరం చేతిలో ఉంచాడు

మీ పని అయిపోయింది కదాసార్. ఇంకెందుకు పోనియ్యండి: ఈసారి ఎప్పుడూ ఆలస్యం అవదని నేను హామీ ఇస్తున్నాను బతిమాలే ధోరణిలో అన్నాడు ముకుందరావు

నో నో' ఐ కాంట్ టోలరేట్ సచ్ ఇన్‌డిసిప్లిన్ మాలాంటివాళ్ళు అలా చూస్తూ ఊరుకున్నంతకాలం మరి పెచ్చు మీరిపోతున్నారు క్రమశిక్షణ చాలా ముఖ్యం సార్


సార్ మీరు ఇప్పుడు అతనిమీద కంప్లైంట్ ఇస్తే అతని జీవితం నాశనం అయిపోతుంది ప్రమోషన్ వచ్చే సమయం ఇటువంటి పరిస్థితుల్లో ఏదైనా రిమార్కు వస్తే కష్టం అతను పాపం చాలా పేదవాడు దాదాపు వారాలు చేసుకుని చదువుకుని పైకి వచ్చాడు ప్లీస్ ఈసారికి వదిలేయండి అతని తరఫున నేను క్షమాపణ చెప్పుకుంటున్నాను సరేనా


శంకరంలో ఎటువంటి మార్పు లేదు

మీరింతగా చెప్పినా వినకపోవడం ఏమి బాగుండలేదు మీరూ ఒకసారి ఆలోచించండి అనవసరంగా

మీరు పుస్తకం ఇస్తారా పైకి రాయమంటారా'?

ముకుందరావుకి సహనం నశించిపోయింది



"ఇదిగో తీసుకోండి" అంటూ ఒక పుస్తకం ఇంచుమించు గిరాటు వేసాడు ముకుందరావు.

శంకరం అందులో గబగబా ఏదో రాసి గర్వంగా మేనేజరు రూము బయటికి నడిచాడు.

* * * * *


శంకరం తన ఆఫీసు చేరేసరికి కేంటీన్‌లోకి వెళ్ళి టీ తాగాలనిపించింది. కేంటీన్‌లో అతనికి కంట్రాక్టరు కాంతారావు కనిపించాడు.

"హల్లో కాంతారావుగారూ ఏమిటి మధ్య కనిపించడంలేదు" అన్నాడు శంకరం నవ్వుతూ.


"ఏముందిసార్. ఈమధ్య పనులేమీ ఉండడంలేదు. అందుకే ఇటుకేసి రాలేదు. మీ రెక్కడికో వెళ్ళి వస్తున్నట్లున్నారు!?"

"నేనా బ్యాంకికి వెళ్ళానండి. అబ్బ! ఒక పట్టాన పని అవదండి. చిన్న పనికి గంట పట్టింది.

"నేనూ అలాగే బాధపడుతున్నానండి బాబూ"







"బాధపడి ప్రయోజనం ఏముంది పరిష్కారమార్గం ఆలోచించాలి గాని"

"మీరనేది నాకు అర్థం కావడంలేదు"

"అదేనండి శుభ్రంగా కంప్లైంట్ పడేసి వచ్చా. లేకపోతే జనానికి బొత్తిగా డిసిప్లిన్ లేకుండా పోతోంది. అసలు డ్యూటీ అంటే లక్ష్యం లేదు. ఆ వచ్చేవాళ్ళూ మనలాంటి మనుషులే అనుకోరు. గంటల తరబడి నిలబెట్టి వినోదం చూస్తారు."

"మీరు చెప్పేది రైటే! ఏ ఆఫీసులోనూ ఒక్క పని అయి చావడంలేదు.... అన్నట్టు నేను మండల ఆఫీసుకు వెళ్ళాలండోయ్" అంటూ బయలుదేరాడు కాంతారావు.

శంకరం హుషారుగా ఈల వేసుకుంటూ తన డిపార్ట్‌మెంటు కేసి నడిచాడు.

లోపల అడుగు పెడుతూనే "సార్ మిమ్మల్ని పర్సనల్ మేనేజరుగారు రమ్మన్నారు" అన్నాడు ప్యూను.

"ఎందుకు చెప్మా" అనుకుంటూ ఆయన రూములోకి నడిచాడు శంకరం.

"మిస్టర్ శంకరం! మీరు సీటులో లేరట. ఎక్కడికి వెళ్ళారు!?"

"నేను... నేను ఏదో అర్జంటు పనిమీద బ్యాంకుకి వెళ్ళాను సార్"

"ఎవరి పర్మిషన్ తీసుకు వెళ్ళారు!??"

"అదే.... వెంటనే వచ్చేస్తానుకదా అని...." నసిగేసాడు శంకరం.

"జి. యమ్. గారు మీరు లేనప్పుడు ఇన్‌స్పెక్షనుకి వచ్చారు. ఏవిధమైన పర్మిషన్ లేకుండా మీరు వెళ్ళారని ఆయనికి తెలిసింది.... సారీ... మిమ్మల్ని సస్పెండ్ చెయ్యమన్నారు" అంటూ పర్సనల్ మేనేజరు సస్పెన్షను కాగితం శంకరంకి అందించాడు. శంకరం కాళ్ళకింద భూమి క్రుంగిపోతున్నట్లు, అంతా గిర్రున తిరుగుతున్నట్లు అనిపించింది. అయోమయంగా రూము బయటికి నడిచాడు అతను. □